సంతోషంగా విధుల్లోకి...

జిల్లాకు 541 మంది నూతన ఉపాధ్యాయులు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా గత నెల 25న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విజయవాడలో అపాయింట్మెంట్ లెటర్లు అందుకున్న వారందరికీ విద్యా బోధనపై పూర్తిస్థాయి తర్ఫీదును అందించామని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎస్ కుమార్ తెలిపారు. తిరుపతి జిల్లాలో 541 మంది నూతన ఉపాధ్యాయులు సోమవారం వారికి కేటాయించిన పాఠశాలలో సంతోషంగా విధుల్లోకి చేరారని అన్నారు. చంద్రగిరిలో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. చంద్రగిరి జడ్పి స్కూల్లో రవీంద్రుడు తెలుగు టీచర్‌గా ఉన్నారు. ఆయన కుమారుడు హరిప్రసాద్ డిఎస్‌సి రాసి ఫిజిక్స్ టీచర్‌గా సెలక్ట్ అయ్యారు. కాకతాళీయమే అయినా తండ్రి పనిచేస్తున్న స్కూల్లోనే జాబ్ వచ్చింది.దీంతో తండ్రీకొడుకులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజామద్దతుతో.. కార్మిక ఉద్యమాలు

బిజెపి పాలనలో కార్మికచట్టాలకు ప్రమాదం
సిఐటియు జిల్లా మహాసభల్లో సిహెచ్ నర్సింగరావు
ఉత్సాహపూరితంగా ప్రతినిధుల సభ

సిఐటియు బహిరంగసభల ప్రసంగిస్తున్న సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, పుత్తూరు టౌన్

'ప్రజామద్దతును కూడగట్టుకుని భవిష్యత్ కార్మిక ఉద్యమాలను తీవ్రతరం చేయాల్సిన ఆవశ్యకత ఉంది' అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. కేంద్రంలో మతతత్వ బిజెపి పాలన కార్మికులను విభజించి పాలించు అన్న రీతిలో సంస్కరణలను తీసుకొచ్చి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. దేశంలో కార్మికుల పక్షాన నీతిగా, నిజాయితీగా నికరంగా సమరశీల పోరాటాలు చేస్తున్న సంఘం 'సిఐటియు' మాత్రమేనన్నారు.

సిఐటియు తిరుపతి జిల్లా 8వ మహాసభ పుత్తూరు పట్టణంలో ఉత్సాహపూరితంగా సోమవారం ఉదయం ప్రారంభమయ్యింది. గేట్‌పుత్తూరు సమీపంలోని విఎస్ఎన్ కల్యాణ మండపంలో (కామ్రేడ్ కుప్పానాయుడు ప్రాంగణం) ఉదయం 9 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమయ్యింది. పుత్తూరు పట్టణ సీనియర్ నేత సుబ్రమణ్యంపిల్లై సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుప్పానాయుడు, సీతారాం ఏచూరి చిత్రపటాలకు నివాళి అర్పించారు. అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమయ్యింది.

సాయంత్రం 4 గంటలకు రైల్వేస్టేషన్ నుంచి అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, గేట్‌పుత్తూరు మీదుగా విఎస్ఎన్ కల్యాణమండపం వరకూ ర్యాలీ సాగింది. బహిరంగసభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ మతతత్వ బిజెపి పాలనలో దేశరక్షణ సాధ్యం కాదన్నారు. కార్మిక రాజ్యంతోనే ఈ దేశ సుపరిపాలన, దేశరక్షణ సాధ్యమన్నారు. కార్మిక రాజ్యాన్ని సాధించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరుస్తూ ఐక్య ఉద్యమాలకు తెరదీయాలన్నారు. సామ్రాజ్యవాదానికి నాయకత్వం వహిస్తున్న అమెరికా చేస్తున్న విధానాలపై 'జి7' దేశాల్లోనూ వ్యతిరేకత మొదలయ్యిందన్నారు. ముఖ్యంగా ట్రంపు విధిస్తున్న సుంకాల భారంతో దేశంలో, రాష్ట్రంలో పౌల్ట్రీ, ఆక్వా, వస్త్ర, పాడి పరిశ్రమ తదితర రంగాలన్నీ పూర్తిగా దెబ్బతింటాయన్నారు. కొన్ని కోట్ల మంది భారీగా నష్టపోతారన్నారు. అయితే ట్రంపు విధిస్తున్న సుంకాలపై ఎదిరించే దమ్ము, ధైర్యం మోడీకి లేదన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మతతత్వ ప్రభుత్వంలో ప్రమాదం ఏర్పడిందన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా ఏ ఒక్కరూ బతికి బట్టకట్టే పరిస్థితి లేదన్నారు. కార్మిక హక్కులను కుదించి సంక్షేమ పథకాలను క్రమంగా రద్దుచేసే ప్రయత్నాలు పాలకులు చేస్తున్నారన్నారు. కార్మికుల శ్రేయస్సు పక్కన పెట్టి కార్పొరేట్ అనుకూల విధానాలను తీసుకొచ్చేందుకు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. కార్మికులు దేశవ్యాప్తంగా గత ఏడాది చేపట్టిన సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది పాల్గొనడంతో కుదించిన లేబర్‌కోడ్‌లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి ధైర్యం చాలలేదన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన ఒకడుగు ముందుకు వేసి ఎనిమిది గంటల పని నుంచి పదమూడు గంటలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానించారన్నారు. శాసనమండలిలో బలం ఉన్నా వైసిపి కార్పొరేట్ల వైపే నిలిచింది తప్ప కార్మికుల శ్రేయస్సును పట్టించుకోలేదన్నారు. మండలిలో ఒక్క పిడిఎఫ్ ఎంఎల్‌సిలు తప్ప ఏ పక్షమూ కార్మికుల పక్షాన నిలబడలేదన్నారు.

సిఐటియు జెండాను ఆవిష్కరించిన సీనియర్ నేత సుబ్రమణ్యం పిళ్లై

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసే ఉద్యోగుల నుంచి స్కీం వర్కర్ల వరకూ సిఐటియు ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నడిపిందన్నారు. కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా కార్మికవర్గం అల్లాడిపోతుందన్నారు. ముఖ్యంగా తిరుపతి సమీపంలో పారిశ్రామికవాడల్లో 25 ప్రమాదాలు జరిగితే అందులో 18 మంది మృతిచెందారని, 48 మంది క్షతగాత్రులయ్యారన్నారు. వారికోసం ఒక్క సిఐటియు తప్ప మరెవరూ అండగా నిలిచిన దాఖలా లేదన్నారు. తిరుమలను వేదికగా చేసుకుని బిజెపి మతతత్వ రాజకీయాలకు తెరలేపిందని, సిఐటియు తప్ప ప్రతిపక్ష పార్టీలు ఎదుర్కొనే పరిస్థితి లేదన్నారు. మూడున్నర సంవత్సర కాలంలో టిటిడిలో అటవీ కార్మికుల పోరాటం చారిత్రాత్మకమన్నారు. శ్రీవారిమెట్టు చిరు వ్యాపారులు నేటికీ పోరాటం కొనసాగిస్తున్నారన్నారు. అయితే ధర్మాన్ని కాపాడాల్సిన టిటిడి వారి పట్ల అధర్మంగా వ్యవహరిస్తోందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్ మాట్లాడుతూ టిటిడిలో సిఐటియు బలమైన సంఘంగా ఎదిగిందని, ఓర్వలేక మతతత్వ బిజెపి ఎర్రజెండాకు తిరుమలలో ఏం పని అంటూ వితండవాదం చేస్తుందన్నారు. బిజెపి చేస్తున్న వాదలనకు ఒక్క సిఐటియు సమర్థవంతంగా ఎదుర్కొంటుందన్నారు. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, స్థానిక సమస్యలపైనా సిఐటియు ప్రత్యక్షంగా మద్దతు ఇచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవాడలో జరుగుతున్న ప్రమాదాల నివారణలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్పొరేట్లను కాపాడుతున్నారే తప్ప, కార్మికుల గురించి పట్టించుకునే పరిస్థితి పాలకులకు లేదన్నారు. గిట్టుబాటు ధరల కోసం రైతులు, కూలి పెంపుకోసం వ్యవసాయ కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటియు అండగా నిలబడితే గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉద్యమం బలపడుతుందన్నారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడుతో పాటు బృందం సిఐటియు మహాసభలకు సంఘీభావం ప్రకటించారు.

ప్రతినిధుల సభలోనూ, బహిరంగసభలోనూ సిఐటియు సంఘాల జిల్లా నాయకులు టి.సుబ్రమణ్యం, ఆర్.లక్ష్మి, వాణిశ్రీ, ఎస్.జయచంద్ర, కెవిఎస్ ప్రసాద్‌రావు, ఆర్.వెంకటేష్, గోల్కొండ వెంకటేశం, మునిరాజా, బుజ్జి, మాధవ్, వేణుగోపాల్, ఎన్‌డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు పురవీధుల్లో సిఐటియు శ్రేణుల ర్యాలీ

కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికపై చర్చలు జరుపుతున్న సిఐటియు శ్రేణులు

15 నుండి జరిగే సమ్మెకు మద్దతు : యుఈసిడబ్ల్యూయు

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల కోసం ఈ నెల 15 ఉండి జరిగే సమ్మెకు మద్దతు తెలియజేస్తున్నట్లు యుఈఈయు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియూ) జిల్లా అధ్యక్షులు పి.శివప్రసాద్ రెడ్డి ,టి.కుమార్ తెలిపారు. ఈ మేరకు వారు సిఐటియు మహాసభల్లో తీర్మానాన్ని ప్రవేశపెట్టి బలపరిచారు. కార్మిక వర్గ శ్రేయస్సు కోసం, సంస్థ పరిరక్షణకై, కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ రంగంలో జరిగే సమ్మెకు మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేసేవరకు , వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి గ్రేడ్.2 కార్మికులకు న్యాయం చేయాలని , ఉద్యోగుల డిఏ విడుదల చేయాలనీ, పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగించాలని, కారుణ్య నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని, నగదురహిత అపరిమిత మెడికల్ పాలసీని వర్తింపజేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ చేయాలని, నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల విద్యుత్ సంస్థకు 192 కోట్ల భారం తగ్గుతుందని, తద్వారా వేతనాలలో వ్యత్యాసాన్ని నివారించవచ్చని, 2022 పిఆర్‌సి అరియర్స్ చెల్లించవచ్చని, పీసిరేట్ వర్కర్లైన, ఎస్ పి ఎం స్టోర్స్ హమాలీలకు, మీటర్ రీడర్ లకు, పిసిఎలకు, ఎటిఎం లాంటి అనేకమందికి ఉద్యోగ భద్రత, కనీస వేతనం చెల్లించవచ్చని , అర్హత కలిగిన ఉద్యోగులకు, జేఈ, జేఏ, కన్వర్షన్ ఇవ్వాలని, ఒకవైపు ధరలు పెరుగుతున్న పెండింగ్ డిఏ లు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలని, లేని పక్షంలో అక్టోబర్ 15 నుండి జరిగే సమ్మెకు మా స్ట్రగుల్ కమిటీగా పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నాం.

స్మార్ట్‌మీటర్లపై అపోహలు వీడాలి

ఏపీఎస్పీడీసీఎల్ సీఎండిగా బాధ్యతలు స్వీకరించిన శివశంకర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని వినియోగదారులకు పారదర్శకంగా సేవలు అందిస్తానని డిస్కమ్ సిఎండి లోతేటి శివశంకర్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ సీఎండీగా ఇటీవల నియమితులైన ఆయన సోమవారం తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలోని వినియోగదారులకు న్యాయమైన విద్యుత్ సేవలు అందిస్తామన్నారు. తను ఎస్పీడీసీఎల్ సిఎండిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యుత్ శాఖ మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. ఒకపక్క సంస్థను అభివద్ధిలో నడిపిస్తూ, మరోపక్క వినియోగదారులకు న్యాయమైన సేవలు అందించేందుకు నిరంతరం కషి చేస్తానన్నారు. సంస్థ అభివద్ధికి తీసుకునే చర్యలు, ప్రభుత్వం వినియోగదారులకు అందించే సంక్షేమాన్ని ఎప్పటికప్పుడు మీడియా ద్వారా వినియోగదారులకు అందిస్తుంటానన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన్ ఘర్ వంటి పథకాలకి విస్తత ప్రచారం అవసరమని, మీడియా ప్రతినిధుల సమక్షంలో విద్యుత్ అభివద్ధి పనులను పరిశీలిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సాంకేతికంగా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, ఆ కోవలో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎప్పుడు ఎక్కడ వినియోగించాలో చర్యలు తీసుకుంటామన్నారు. స్మార్ట్ మీటర్ల పై అపోహలను విడనాడాలని సూచించారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది వినియోగదారుల సహాయ సహకారాలతో సంస్థను అభివద్ధి పథంలో నడుపుతానని తెలిపారు.

వేద విశ్వ విద్యాలయంలో చిరుత సంచారం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలో ఆదివారం రోజున రాత్రి 8 గంటల ప్రాంతంలో వేద విశ్వవిద్యాలయంలో గల శైక్షిక (అకడమిక్)భవనాల వద్ద చిరుతపులి సంచరించింది. వెంటనే అధ్యాపకులు సెక్యూరిటీ వారు విద్యార్థుల్ని అప్రమత్తం చేసి విద్యార్థులు ఎవరిని హాస్టల్ కాంపౌండ్ దాటి బయటికి రాకుండా చూసి వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి వారిసిబ్బందితో వేదవిద్యాలయంలో గస్తీ చేశారు. విద్యార్థుల వసతి సముదాయాలకు రక్షణగా ఇప్పటికే తితిదే సహకారంతో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు రక్షణ కంచె ఏర్పాటు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు 6 గంటల పైన బయట తిరగటానికి వీలు లేకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. వేద విశ్వవిద్యాలయం మొత్తానికి చుట్టూ కంచె ఏర్పాటు చేయుటకు ఇప్పటికే తితిదే వారికి విన్నవించారు. ఆ అంశం వారి పరిశీలనలో ఉన్నది. ప్రస్తుతం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో చిరుత పులి సంచరిస్తున్న కారణంగా వేద విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సాయంత్రం ఆరు గంటలపైన సంచారం నిషేదించడమైనదని, ఈ విషయం అందరూ గమనించి సహకరించగలరని విశ్వవిద్యాలయ అధికారులు కోరారు.

శ్రీసిటీలో శ్రీ తులసి ఆయుర్వేద ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

శ్రీసిటీలో నూతన ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి సోమవారం భూమి పూజ జరిగింది. శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎన్.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో లాంఛనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ హాజరయ్యారు. మొదటి దశలో రూ.75 లక్షల పెట్టుబడితో 10 పడకలు, ప్రత్యేక అవుట్‌పేషెంట్ సేవలతో వచ్చే ఉగాది నాటికి ఈ ఆసుపత్రి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని డా. శివ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడమే కాకుండా, జాతీయ లక్ష్యమైన 'స్వస్థ భారత్' చొరవను ఇది ముందుకు తీసుకువెళ్తుందని పేర్కొన్నారు. పంచకర్మ, ప్రసూతితంత్ర, కాయచికిత్స వంటి ప్రత్యేక విభాగాలు ఉంటాయన్నారు. భవిష్యత్‌లో అవసరాలను బట్టి డయగ్నొస్టిక్ ల్యాబ్, పంచకర్మ, క్షారసూత్ర చికిత్స, యోగా, వెల్‌నెస్, సంతానోత్పత్తి, రుమటాలజీ, లైఫ్‌స్టైల్ సంబంధిత వ్యాధులు, చర్మసౌందర్య చికిత్సల విభాగాలు ఏర్పాటు చేస్తామన్నారు

టిటిడికి వేర్వేరుగా విరాళాల వెల్లువ

ప్రజాశక్తి - తిరుమల

టిటిడి వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన దాతలు విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్ కు చెందిన ఏడీవో ఫౌండేషన్ ఎన్జీవో సంస్థ సోమవారం టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.75 లక్షలు విరాళం అందించింది.ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అనే భక్తుడు ఆదివారం రాత్రి టీటీడీ ఎస్వీ విద్యాదానం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతిలోని టిటిడి అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం చెక్ ను అందజేశారు.

బెంగుళూరుకు చెందిన ఎం.రాకేశ్ రెడ్డి అనే భక్తుడు సోమవారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు అందించారు.

గుంటూరుకు చెందిన అభయహస్త ఫైనాన్స్ సర్వీసెస్ సీఎఫ్ఓ సింహాద్రి వెంకట శివ ప్రసాద్ అనే భక్తుడు టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సోమవారం రూ.10,00,116 విరాళంగా అందించారు.బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రాయుడు వీడియోపై నిఘా

నివేదిక ఇవ్వాలని ఆదేశం
ఇరకాటంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అనుచరగణంపైనా...

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జనసేన నాయకుడు శ్రీనివాసులు అలియాస్ రాయుడు డ్రైవర్ వినుత కోట సెల్ఫీ వీడియోపై ముఖ్యమంత్రి కార్యాలయం విచారణ చేపట్టింది. ఈ వీడియోకు సంబంధించి వెంటనే నివేదిక సమర్పించాలని నిఘా సంస్థలను ఆదేశించింది. తాజా పరిణామాల నేపథ్యంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సందిగ్ధంలో పడ్డారు.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జనసేన నుంచి సస్పెండ్ అయిన వినుత కోట కారు డ్రైవర్ రాయుడు ఈ ఏడాది జూలై 7న హత్యకు గురయ్యాడు. అదే నెల 13న చెన్నైలోని పోలీసులు రాయుడు మతదేహాన్ని గుర్తించి కేసు నమోదు చేశారు. తమకు దొరికిన ఆధారాల ఆధారంగా వినుత కోట, ఆమె భర్త కోట చంద్రబాబు, వారి ముగ్గురు అనుచరులను ఈ కేసులో అరెస్టు చేశారు. ఈ కేసులో వినుత కోటకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మిగిలిన వారు జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా, హత్యకు గురైన శ్రీనివాసులు (రాయుడు) మాట్లాడుతున్న వీడియో ఆదివారం బయటకు వచ్చింది. ఈ వీడియో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో, ఈ వీడియో గురించి నిజాన్ని వెలికితీయాలని ముఖ్యమంత్రి కార్యాలయం నిఘా సంస్థలను ఆదేశించింది. అదేవిధంగా, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఏం చేశారు...? ఆయన ప్రవర్తనపై నివేదిక కోరారు. టీడీపీ విషయానికొస్తే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కూడా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురించి శ్రీకాళహస్తి నుంచి నివేదిక కోరుతున్నట్లు తెలిసింది. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రవర్తనపై సీఎంఓ, పార్టీ రెండూ నివేదికలు కోరాయి. దీంతో ఆయన ఇబ్బందుల్లో పడ్డారని సమాచారం.

అందరికీ న్యాయం జరుగుతుందా...?

ఇటీవల కొంతమంది కీలక జనసేన నాయకులు ఈ అంశాన్ని కొంతమంది కూటమి నాయకులతో లేవనెత్తారని తెలిసింది. జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం ఈ విషయాన్ని తీవ్రంగా చర్చిస్తున్నట్లు తెలిసింది. మహిళా నాయకురాలిని హత్య చేయడానికి కుట్ర వెలుగులోకి వచ్చిన తర్వాత కూటమికి చెడ్డ పేరు వస్తోంది. దీనికి కారణమైన వారందరిపై పార్టీ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కూడా పెరుగుతోంది. ఇదిలా ఉండగా, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అంశాన్ని కొందరు నాయకులు ప్రస్తావిస్తున్నారు. ఒక మహిళ గురించి వీడియో బయటకు వచ్చిన వెంటనే కోనేటి ఆదిమూలంను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. అయితే, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విషయంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. టీడీపీ నాయకత్వం, కూటమి నాయకులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

ఆధారాలతో మీడియా ముందుకొస్తా : కోటా వినుత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తనపై జరిగిన కుట్రకు సంబంధించి త్వరలో పక్కా ఆధారాలతో మీడియా ముందుకు వస్తానని సస్పెన్షన్ కు గురైన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ మాజీ ఇంచార్జి కోటా వినుత ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోమవారం చెన్నై నుంచి మీడియాకు ఓ వీడియో సందేశం పంపారు. తమ మాజీ కారు డ్రైవరు శ్రీనివాసులు (రాయుడు) హత్య కేసులో తమను ఇరికించడం బాధాకరమన్నారు. ఆ హత్య కేసుతో తమకు సంబంధం లేదని తమ న్యాయవాది వాదించడంతో తనకు 19 రోజుల్లోనే బెయిల్ వచ్చిందన్నారు. ఈ కేసులో మిగిలిన వారికి నెల రోజుల్లోనే బెయిల్ వచ్చిందన్నారు. ఈ కేసు విచారణలో ఉన్నందున తమ న్యాయవాది సూచనల మేరకు ఎక్కువ మాట్లాడదలచుకోలేదన్నారు. ఈ కేసులో తాము నిర్దోషులుగా బయటకు వస్తామని వినుత కోట ధీమా వ్యక్తం చేశారు. కాగా శ్రీకాళహస్తిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై త్వరలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను కలవాలని ప్రయత్నిస్తున్నారని వినుత కోట చెప్పారు. ఆదివారం రాయుడి పాత వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం, ఆ వెంటనే కోటా వినుత మీడియాకు వీడియోను రిలీజ్ చేయడంతో శ్రీకాళహస్తి రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

నా మీద బురదజల్లే కుట్ర : ఎంఎల్ఎ బొజ్జల

ప్రజాశక్తి–శ్రీకాళహస్తి

తాను రాజకీయంగా ఎదగడం ఓర్వలేకే కొందరు చిల్లర రాజకీయాలు చేస్తూ బురదజల్లే కుట్ర చేస్తున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. హత్యకు గురికాకముందు రాయుడు ద్వారా రికార్డు చేసిన వీడియోపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ మాజీ ఇంచార్జి కోటా వినుత మాజీ డ్రైవర్ రాయుడు పాత వీడియో ఒకటి ఆదివారం సోషల్ మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే.తన పైన కుట్ర చేసేందుకే వినుత ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఆమె ఏనాడూ కూటమి గెలుపుకు కష్టపడలేదని వివరించారు. ఉన్నత స్థానంలో ఉన్న వారిపై నిందలు వేసేస్తే సమాధానాలు చెప్పుకుంటూ పోవాలా..! అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిందలు మరొకరిపై వేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని వివరించారు. ఇలాంటి వారి పట్ల కూటమి ప్రభుత్వం కటువుగా వ్యవహరించాలనీ, ఎస్పీకి సైతం ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

నకిలీ మద్యంతో తాళిబొట్లు తెగుతున్నాయ్ : వైసిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యం కారణంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారనీ, మహిళల తాళిబొట్లు తెగుతున్నాయని వైసిపి సీనియర్ నేత, ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ఆధ్వర్యంలో నకిలీ మద్యానికి వ్యతిరేకంగా వైసిపి శ్రేణులు సోమవారం పట్టణంలో నిరసన తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయం నుంచి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నకిలీ మద్యం తయారీపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తిలోని బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు రద్దు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉన్నం వాసుదేవ నాయుడు, వయ్యాల కష్టారెడ్డి, సంధ్య రాణి, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కూనాటి రమణయ్య యాదవ్, కోగిల సుబ్రమణ్యం, కోవి చంద్రయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయం ఎదుట మహిళలు నిరసన తెలిపారు. రాష్ట్రంలో కల్తీ మద్యం కారణంగా 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, వెంకటగిరి – సత్యవేడు నియోజకవర్గాల అబ్జర్వర్ కోడూరు కల్పలత అన్నారు. కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యం కుటీర పరిశ్రమలా తయారయ్యిందన్నారు.

జిఎస్‌టి తగ్గింపును సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. సూపర్ జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి టౌన్ క్లబ్ కూడలి వరకు నగరపాలక సంస్థ, జిఎస్టి సిబ్బంది స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ సూపర్ జి.ఎస్.టి. 2.0 పై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సచివాలయాల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించామని, కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించామని తెలిపారు. స్కూటర్ ర్యాలీ ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ నెల 19 వ తేదీ వరకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు ఐదు అర్జీలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కు 5 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శైలకుమారి తెలిపారు. పెన్షన్ కొరకు 2, వాల్ సర్టిఫికెట్ కొరకు 1, జననం సర్టిఫికెట్ కొరకు 2 వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోవర్ధన్, ఐకేపీ సూపర్ వైజర్ అంకమ్మ, హౌసింగ్ ఏఇ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో పాల్గొన్న కురుగొండ్ల

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: పట్టణ పరిధిలోని అన్ని వార్డుల ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సోమవారం పట్టణ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, చైర్మన్, పట్టణ అధ్యక్షులు, రాష్ట్ర చేనేత డైరెక్టర్, పట్టణ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జీలు, ఎంపీడీవో, ఎమ్మార్వో, అన్ని శాఖల అధికారులు, మండల కూలమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అర్జీదారులు, పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల అనుభవం గొప్పది

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సోమవారం సంఘం అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుప్పయ్యల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ జ్ఞానాన్ని, అనుభవాన్ని సమాజ అభ్యున్నతికి వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రిటైర్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ నాయకులు, రవిశంకర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

'ట్రాక్ షు' పరిశ్రమ ప్రారంభం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలంలోని ట్రాక్ షు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు సరిగా జీతాలు అందడం లేదన్న నేపథ్యంలో ఆదివారం కార్మికులు పరిశ్రమ ఎదుట ధర్నాకు దిగిన విషయం విదితమే. ఇందుకు సంబంధించి ప్రజాశక్తిలో వచ్చిన ప్రత్యేక కథనాలతో కదిలిన పరిశ్రమ యాజమాన్యం ముందుగా 100 మంది కార్మికులకు మొదటి నెల జీతం సోమవారం అందించింది. మంగళవారం మరి కొందరికి జీతాలు వస్తాయని, మిగిలిన వారికి త్వరలో చెల్లిస్తామని పరిశ్రమ మేనేజర్ రాజేంద్ర తెలిపారు. కొన్ని ఆర్థిక పరిస్థితుల వల్ల పరిశ్రమ మూసి వేయడం నిజమేనని, ఇకపై ఇటువంటి సమస్య రాకుండా తాను బాధ్యత వహించి, కార్మికులకు రావలసిన బకాయిలు త్వరలోనే చెల్లిస్తామని వారు తెలిపారు.

నీటిని పొదుపుగా వాడండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: కండలేరు డ్యామ్ వద్ద నుండి గూడూరుకు ఉన్న ప్రధాన నీటి పైపు లైన్ దెబ్బతినడంతో వెళ్ళే మార్గంలో రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో మరమ్మతులకు గురయిందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పురపాలక సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభావంతో గూడూరు మున్సిపాలిటీ తక్కువ మోతాదులో నీరు సరఫరా అవుతుందని, పట్టణ ప్రజలు పొదుపుగా నీటిని వాడుకోవాలని ఆయన కోరారు.

గ్రావెల్ రోడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు అర్బన్ పరిధి, గాంధీనగర్, నాయి బ్రాహ్మణ కాలనీ, అంగన్వాడీ స్కూల్ సమస్యల నెలవుగా మారింది. కొన్ని సంవత్సరాలుగా కుళాయిలు లేక అంగన్వాడీ భవనం ఉంది. ఏదో వీధిలోని స్టార్ వీధిలో మురికి డ్రైనేజ్ నిలిచి ఉన్నందున, ఈ విషయమై స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, తన సొంత నిధులతో 50 ట్రిప్పుల గ్రావెల్ తోలించి దిబ్బలు తొలగించి అంగన్వాడీ ప్రాంగణం మొత్తం లెవెలింగ్ చేయించారు. స్టార్ వీధి నుంచి నాయి బ్రాహ్మణ అడ్డవీధి వరకు గ్రావెల్ తోలించి రోడ్డు చదును చేయించారు. స్థానికులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యేసుపాక పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 25 వ రాష్ట్ర మహాసభల లోగోను సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి నాగేంద్ర కుమార్, ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ అధికారి రాజశేఖర్ రెడ్డి, మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్, బీసీ వెల్ఫేర్ ఉప సంచాలకులు భరత్‌లు కలిసి ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తిరుపతిలో 38 సంవత్సరాల తరువాత ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 12,13,14 తేదీలలో జరుగుతాయని తెలిపారు. అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు దక్కాలని, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు సాధన కోసం ఎస్ఎఫ్ఐ పని చేస్తుందన్నారు. డ్రగ్స్, ర్యాగింగ్, దూరలావాట్లకు వ్యతిరేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు అక్బర్, రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, నగర కార్యదర్శి తేజ, జిల్లా నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ పురోగతి సూచిక 2.0 వెర్షన్ పై శిక్షణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :పంచాయతీ పురోగతి సూచిక 2.0 వెర్షన్ పై సర్పంచులకు, ఎంపిటీసీలకు, అన్ని గ్రేడ్ల కార్యదర్శులకు, మండల పరిధి అధికారులకు ఎంపీడీవో మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సోమవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీటీసీ ఊటుకూరు యామిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ అర్జిఎస్‌ఏ యాన్యువల్ యాక్షన్ ప్లాన్ 2025 – 26పై అవగాహన కల్పించామన్నారు. పిఏఐ పోర్టల్ ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి వాటి సరళీకృత ఆర్థిక విధానాలు క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మోహన్, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 46 వినతులు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 46 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 36 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారి తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. లక్ష్మీపురం కూడలి పనులు, పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎస్. కె. బాబు ఫోన్ ద్వారా కోరారు. యాదవ వీధిలో తాగునీటిలో మురుగు నీరు కలుస్తున్నాయి పరిష్కరించాలని, పింఛన్ ఇప్పించాలని, కోర్లగుంట రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని, యాదవ వీధిలో రోడ్డు నిర్మించాలని, కూరపాటి లే అవుట్ వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కోర్లగుంట మారుతీ నగర్‌లో వర్షపు నీరు నిలిచి పోతున్నది పరిష్కరించాలని, ఏ ఆర్ హాస్పిటల్ రోడ్డులో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, కుక్కల సమస్య పరిష్కరించాలని, ఎల్ఎస్. నగర్‌లో కాలువలు మరమ్మత్తు చేయాలని, నగరంలోని ఓపెన్ డ్రైన్స్‌లో చెత్త వేయకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

పిజిఆర్ఎస్‌కు 290 అర్జీలు : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీకి సకాలంలో పరిష్కార మార్గం చూపాలని జిల్లా అధికా రులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకట ేశ్వర్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధారాణిలతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ –162, పంచాయతీ రాజ్ –19, సెర్ప్–17, పోలీస్ శాఖ –14, సర్వే శాఖ–13, వ్యవసాయ శాఖ–1, పౌర సరఫరాలు – 7, పాఠశాల విద్యా శాఖ –10, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్– 6, హౌసింగ్ –3, టిటిడి– 4, మొత్తం 290 అర్జీలు వచ్చాయని అధికారులు ప్రకటించారు.

సిజెఐపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడికి యత్నించిన న్యాయవాది కిషోర్‌ను అరెస్టు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి తిరుపతి జిల్లా ఇన్చార్జి వర్ల దేవదాస్ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో జెండాలు పట్టుకుని నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించారు.

మా పొలంలో బాటను తొలగించాలి.. డక్కిలి మండలం, దగ్గవోలు గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 51, 10లో 3 ఎకరాల భూమిలో నాకు మూడు ఎకరాల పొలం ఉంది. గత ప్రభుత్వ హాయంలో పొలాలకు వెళ్లడానికి దారి ఉన్నా గాని పెళ్లూరు వెంకటసుబ్బయ్య వారి పొలానికి దారి కావాలని అధికారులను వసపరచుకొని నాకు చెందిన భూమిలో 14 సెంట్లు స్థలాన్ని బాటగా ఏర్పాటు చేసేసారు. ఇదంతా సర్వేయర్ సుబ్రహ్మణ్యం, వీఆర్వో మోహన్, వెంకటసుబ్బయ్యతో కలిసి కుట్ర పన్నారు. కలెక్టర్ స్పందించి పరిస్థితులను పరిశీలించి నా పొలంలో వేసిన బాటను తొలగించాలి.

- దగ్గవోలు రత్నమ్మ, దగ్గవోలు గ్రామం, డక్కిలి మండలం, తిరుపతి జిల్లా

రైతుల అనుభవన్లో ఉన్న పొలానికి ప్రొసీడింగ్స్ ఇవ్వండి.. శెట్టిపల్లిలో 2023లో కొంతమందికి వ్యవసాయ భూములకు సంబంధించి ప్రొసీడింగ్స్ ఇచ్చారు. మిగిలిన కొంతమందికి పెండింగ్ పెట్టారు. 2019లో ల్యాండ్ పోలింగ్ జీవో నెంబర్ 173 ద్వారా అనుభవన్లో ఉన్న రైతులకు వారి వారి అనుభవం మేరకు ల్యాండ్ పూలింగ్ ద్వారా ఒక ఎకరానికి 30 శాతం లెక్కన 363 అంకణములను తుడా ద్వారా డెవలప్ చేసి డిప్ పద్ధతి ద్వారా ప్లాట్స్ అలాట్మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. 2018లో అప్పటి కలెక్టర్ రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతులకు ప్లాట్‌ను శెట్టిపల్లి గ్రామానికి ఉత్తరం వైపున, చెరువుకు తూర్పు వైపుగా, సప్లై ఛానల్ కు దర్శనం మధ్యనే ఫ్లాట్స్ అలాట్మెంట్ చేసి ఇస్తామన్నారు. శెట్టిపల్లి గ్రామంలో తుడా మాస్టర్ ప్లాన్ 2040ను కొనసాగించాలి.

- శెట్టిపల్లి గ్రామస్తులు, మంగళం.

15 వేల పింఛను మంజూరు చేయండి.. 90 శాతం వికలాంగులత ఉంది. రూ.15 వేల రూపాయల పింఛను మంజూరు చేయండి. ప్రస్తుతం వికలాంగ పింఛను రూ.6 వేల రూపాయలు ఇస్తున్నారు. ఈ మేరకు రేణిగుంట మండలం, ఎలమండ్యం గ్రామపంచాయతీకి చెందిన వికలాంగురాలు సత్యవతి బంధువు లు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.

సీపీఆర్ పై అవగాహన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎంజీఎం హాస్పిటల్స్ సహకారం సంయుక్తంగా గుండె సంబంధిత సీపీఆర్ విధానంపై అవగాహనా కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు. ముందుగా ఎంజీఎం విద్యా సంస్థల సిబ్బందికి సీపీఆర్ పై అవగాహన కల్పించారు. తిరుపతి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, ఎంజీఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ గుండె కొట్టుకోవడం ఆగి పోయినపుడు, మెదడు లేదా ఇతర ముఖ్యమైన అవయవాలకు సరిగా రక్త ప్రసరణ జరగనపుడు మనిషి చనిపోయే ప్రమాదం అధికంగా ఉంటుందనీ, సీపీఆర్ చేయటం వలన ప్రాణం కాపాడే అవకాశం ఉంటుందన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, TIRUPATI
ARC.No. 84/2025
M/s Margadarsi Chit Fund Pvt.Ltd., Tirupati Rep.by its Manager/Foreman ...Disputant
V/s
Mr.B.Hemanth Reddy & Others ..Opponents
Notice to Opponent No.4
Opp.No.4) Mr.Bhumireddy Narayana Reddy. S/o B.Gangi Reddy, a/a 60 Years, W/as Conductor, Staff No. 503994, APSRTC, Tirumala Depot, Tirupati District-517504. (Residing at D.No.1-63, Palyam Street, Rompicherla, Chittoor District-517192)
Please take notice that the above Dispute is posted to **20-12-2025** for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator Office, Tirupati at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.
Hearing Date: 20-12-2025
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 9440095932

WANTED SAFETY OFFICER FOR DIE CASTING COMPANY
COMPANY NAME - KIKUWA INDIA PVT LTD
455, Thespia Drive, Sector 27, Sri City, Chittoor District, Andhra Pradesh-517646.
Qualification:
Degree or Diploma in Engineering
1 year regular Diploma in Industrial Safety approved by APSBTET, 5+ years experience
SALARY AS PER INDUSTRY STANDARDS
Contact: 7680908915,
Email: hrkikuwa@kikuwa.co.in

138 జీవో ప్రకారం జీతాలు చెల్లించాలి

జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘమైన మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 138వ నెంబర్ జీవో ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరకొర జీతాలిస్తూ కార్మికులను దోపిడీ చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ గత కొంతకాలంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తున్నదన్నారు. కాంట్రాక్టు నిర్వాహకులు కార్మికుల ఈఎస్ఐ, పిఎఫ్ డబ్బు కట్టకుండా దోపిడీ చేశారన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంతో కూడిన జీతాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ కుమార్, నగర ఆఫీస్ బేరర్స్ వెంకటేష్, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ 19 ఉమెన్ క్రికెట్ జట్టులో జిల్లా క్రీడాకారులకు చోటు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసిఏ) ఆంధ్ర ఉమెన్స్ అండర్ 19 క్రికెట్ జట్టుకు తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లా నుంచి 5 మంది మహిళా క్రికెట్ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఆంధ్ర జట్టుకు వైస్ కెప్టెన్‌గా తిరుపతికి చెందిన గిరిష్మాసైని రెడ్డి ఎంపిక కావడం గమనార్హం. ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాకు చెందిన ఎం.గిరిష్మా సైనిరెడ్డి(వైస్ కెప్టెన్), కే.శుభశ్రీ, ఎ. విష్ణు ప్రియ, ఎం. పర్ణిత యాదవ్, ఎం. రుక్సార్ తబ్సుమ్ ఎంపిక కావడం జరిగింది. వీరు 20 నుంచి 23 వ తేదీ వరకు బిసిసిఐ అండర్ 19 ఉమెన్స్ టి20 ఛాంపియన్షిప్‌లో పాల్గొననున్నారు.

పశువైద్య విశ్వవిద్యాలయానికి ఇన్చార్జి అధికారులు నియామకం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఇన్చార్జి డీన్ (పశువైద్య శాస్త్రము)గా డా. ఆర్.వి.సురేష్ కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం డీన్‌గా ఉన్న డా. కె.వీరబ్రహ్మయ్య పదవీకాలం 14వ తేదీతో ముగుస్తుండటంతో వరుసలో సీనియర్ ప్రొఫెసర్ అయిన డా. ఆర్.వి. సురేష్ కుమార్‌ను డీన్‌గా నియమిస్తూ, ఇంచార్జీ ఉపకులపతి ఆచార్య జెవి రమణ ఉత్తర్వులు జారీ చేశారు. డిఎస్ఏ గా డా.జె.వి.రమణ పదవీకాలం కూడా ముగియనుండడంతో తర్వాతి సీనియర్ ప్రొఫెసర్ వి. వైకుంఠరావును ఇన్చార్జి డిఎస్ఏ గా మూడు నెలలపాటు పదవిలో ఉండే విధంగా ఉత్తర్వులు జారీచేశారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా ఉన్న డా. వి. చెంగల్వారాయలు పదవీకాలం 16 వ తేదీతో ముగియనుండడంతో, సీనియర్ ప్రొఫెసర్ అయిన డా.కె. ఆదిలక్ష్మమ్మను ఇన్చార్జిగా మూడు నెలల పాటు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ముగ్గురు ఆఫీసర్లు 3 నెలల పాటు పదవిలో ఇన్చార్జి ఆఫీసర్లుగా పనిచేస్తారని విశ్వవిద్యాలయ విసి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది.

పోలీసు సిబ్బంది కుటుంబాలకు చేయూత

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది కుటుంబానికి సహాయంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆర్థిక చేయూత అందజేశారు. ఈ సందర్భంగా, అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ వెంకటరత్నం భార్య ఉషాదేవికి రూ. 1,00,000 చెక్కును ఎస్పీ అందజేశారు. టి.ఎల్. వెంకటరత్నం తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ, సెప్టెంబర్ 12న అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి సాంత్వనగా, ఐఆర్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎస్పీ మంజూరు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వాహణలో సేవలందించి ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీస్ శాఖ ఎప్పటికీ మరిచిపోదన్నారు. వీరి కుటుంబాలకు అవసరమైన సహాయం అందించడంలో శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. పోలీసు సిబ్బంది సేవలు అమూల్యమైనవని, వారి కుటుంబాలకు తోడుగా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. సూపరింటెండెంట్ వెంకటేశ్వర, మరణించిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మున్సిపల్ పరిధి, చెన్నూరు, రామలింగయ్య కాలనీ, జగనన్న లేఔట్‌లోని సమస్యలను పరిష్కరిస్తామని స్థానిక టీడీపీ నాయకులు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు జగనన్న కాలనీలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లసిరి శ్రీనివా సులు రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ శివ కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, TIRUPATI
I.A.No. 15/2025, ARC.No. 12/2023
M/s Margadarsi Chit Fund Pvt.Ltd., Tirupati Rep.by its Manager/Foreman ...Disputant
V/s
Mrs.M.D.Indumathi & Others ...Opponents
I.A. Notice to Opponent No.1
Opp. No.1) Mrs. Muthyala Damodaram Indumathi, W/o.Kanchi Jayapal Pradeep, a/a 44 Years, D.No.1-325/11, Lakshmi Nagar, Puttur, Chittoor District, Now: Tirupati District, PIN: 517583. (Proprietor of Bhanodaya Petroleum Products, K.N.Road, Petrol Bunk, Puttur, Chittoor District, Now: Tirupati District, PIN: 517583).
Please take notice that the above Dispute is posted to **20-12-2025** for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator Office, Tirupati at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.
Hearing Date: 20-12-2025
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 9440095932

పబ్లిక్ నోటీసు
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కందుకూరు
O.S 60/2018
కాళే రవికుమార్ ....వాది
మరియు
పాలడుగు సుబ్బారావు ఇతరుల 18 ...ప్రతివాదులు
పై తెలిపిన దావాలో **1) బొచ్చు వీరాంజనేయులు (7వ ప్రతివాది),** తండ్రి: మధువైరి, వయస్సు 53 సంవత్సరములు, మేనేజింగ్ డైరెక్టర్ **శ్రీ వీర వివేక క్రియేటివ్ ఆగ్రో ఫారమ్స్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్,** డోర్ నెం.11-67, స్వాంతనాపురం పోస్ట్ & విలేజ్ – 521328 కొనుండవ మండలం, కృష్ణా జిల్లా, **2) ముద్దుల వీర వెంకట నాగ గవర్రాజు (10 వ ప్రతివాది),** తండ్రి: శ్రీనాథ్ బాబు, హిందూ వయస్సు 44 సంవత్సరములు డోర్ నెంబర్.5–267, వెంకటరమణ థియేటర్ వద్ద, కొత్తపేట – 534260 చాగల్లు గ్రామము & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, **3) ధూళిపాటి గిరిజ (12 వ ప్రతివాది),** భర్త: చావలి వెంకట నాగరాజు వయసు 33 సంవత్సరంలు, రైల్వే కోటర్స్, 801/ 1 వించిపేట – 520002, విజయవాడ కృష్ణా జిల్లా / ఎన్టీఆర్ జిల్లా, **4) ఖాజా శంకర్ రావు (13వ ప్రతివాది),** తండ్రి: సాంబశివరావు, వయసు 56 సంవత్సరంలు, డోర్ నెంబర్1–148, కొలనుకొండ గ్రామము, పిన్ కోడ్ – 522502, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, **5) సిద్ధినేని అనూష (14వ ప్రతివాది),** భర్త: నరేష్ తేజ్ దీప్, హిందూ వయసు 32 సంవత్సరంలు, డోర్ నెంబర్ 41–21/1–5, మూడవ లైన్, భ్రమరాంబ పురం, కృష్ణలంక, విజయవాడ–520013, కృష్ణాజిల్లా/ఎన్టీఆర్ జిల్లా, **6) కొత్త కీర్తి (15వ ప్రతివాది),** భర్త: సతీష్ బాబు, హిందూ 29 సంవత్సరాలు డోర్ నెంబర్ 67–1–36/9, దర్శిపేట, 2 పటమట, విజయవాడ టౌన్ – 52002, కృష్ణ ఎన్టీఆర్ జిల్లా. **7) ఇరకం జయచంద్ర (17వ ప్రతివాది),** తండ్రి: చంద్రయ్య, హిందూ డోర్ నెంబర్. సి2–124, DRDL కాలనీ, పినాకిని నగర్, సూళ్లూరుపేట పోస్ట్ & విలేజ్ – 524121, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అనువారు ప్రతివాదులుగా ఉండి కోర్టు నోటీసులు తీసుకొనుటకు నిరాకరించి తప్పుడు సమాచారంతో తిప్పి పంపుతుండగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ నోటీసును వేయటం అయినది.
ముఖ్యముగా తెలుపుట ఏమనగా పై డిక్లరేషన్ దావా మీ హాజరు నిమిత్తము **తేది.27–10–2025 గా** కోర్టు వారు వాయిదా వేసి ఉన్నారు. కావున ఆ దినమున 10.30కు మీరు స్వయంగా గాని లేదా లాయర్ ద్వారా గాని హాజరుఅయి సంజాయిషి చెప్పుకొనని యెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
ఇట్లు :**ముదివర్తి రాజారమ్,**
ఒంగోలు. **ముదివర్తి రాజ్యాలక్ష్మి,** అడ్వకేట్స్,
తేది: 13-10-2025 ఒంగోలు, సెల్ :9440183051

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, TIRUPATI
I.A.No. 12/2025, ARC.No. 60/2024
M/s Margadarsi Chit Fund Pvt.Ltd., Tirupati Rep.by its Manager/Foreman ...Disputant
V/s
Mrs.A.Navitha & Others ...Opponents
I.A. Notice to Opponents 3 & 6
Opp.No.3) 3. Mr.Alapakam Chandra Sekhar, S/o.A.Munirathnam Chetty, a/a 54 Years, D.No.C-5-187, Main Road, Narayanavanam, Chittoor District 517581. (Business Address: AMC Kalyanamandapam, D.No.8-119, Tirupati Road, Puttur, Chittoor District. Now : Tirupati District).
Opp. No.6: Mrs. Muthyala Damodaram Indumathi W/o.K.J. Pradeep, a/a 45 Years, H.No.1-325/11, Lakshminagar Colony, Puttur, Chittoor District. Now Tirupati District. (Business Address: M/s.Bhanodaya Petroleum Products, K.N.Road, Puttur, Chittoor District, Now: Tirupati District.
Please take notice that the above Dispute is posted to **15-11-2025** for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator Office, Tirupati at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.
Hearing Date: 15-11-2025
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 9440095932

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, TIRUPATI
I.A.No. 14/2025, ARC.No. 16/2023
M/s Margadarsi Chit Fund Pvt.Ltd., Tirupati Rep.by its Manager/Foreman ...Disputant
V/s
Mrs.A.Bharathi & Others ...Opponents
I.A. Notice to Opponents 1, 2, 5 & 8
Oppo. No.1) Mrs. Arkadu Bharathi, W/o A.Vadivelu Chetty, a/a 47 Years, H.No.5-1, Main Road, Narayanavanam, Chittoor District, Now: Tirupati District 517581. (Business Address as Sri Bharathi Traders, Beemunicheruvu, Narayanavanam, Chittoor District, Now: Tirupati District - 517581.
Opp. No.2) Mr.Arkadu Vadivelu Chetty, S/o.A. Radhakrishnaiah Alias Chalamaiah Chetty, a/a 53 Years, H.No.5-1, Main Road, Narayanavanam, Chittoor District, Now: Tirupati District 517581. (Business Address as A.V. Prema Traders, Groundnuts and Peanuts Trading, Beemunicheruvu, Narayanavanam, Chittoor District, Now: Tirupati District.
Oppo. No.5) Mr.Alapakam Chandra Sekhar, S/o.A.Munirathnam Chetty, a/a 53 Years, D.No.C-5-187, Main Raod, Narayanavanam, Chittoor District, Now Tirupati District 517581.(Business Address as A.M.C.Kalyana Mandapam, D.No.8-119, Tirupati Road, Puttur, Chittoor District, Now: Tirupati District.
Oppo. No.8) Mrs. Sompalli Nadiya, W/o S.Raghavulu, a/a 36 Years, Survey No.326/3, Sivasai Decorticator Premises, Ilaganur Village, Thottambedu Mandal, Chittoor District, Now Tirupati District 517642. (Business Address as Sivasai Decorticator, Survey No.326/3, Ilaganur Village, Chittoor District, Now: Tirupati District - 517642.
Please take notice that the above Dispute is posted to **15-11-2025** for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator Office, Tirupati at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.
Hearing Date: 15-11-2025
K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 9440095932

క్రైం న్యూస్

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్

మాజీ సర్పంచ్ సురేంద్ర నాయుడు మృతి

ప్రమాద దృశ్యం.. ఇన్‌సెట్‌లో మృతుడు సురేంద్ర నాయుడు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - రామచంద్రపురం: మండల పరిధిలోని సి.రామాపురం సమీపంలో తిరుపతి– రాయలచెరువు రోడ్డుపై ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో కొత్త కండ్రిగ మాజీ సర్పంచ్ లెక్కల సురేంద్ర నాయుడు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానిక పోలీసుల కథనం మేరకు, కొత్త కండ్రిగకు చెందిన మాజీ సర్పంచ్ సురేంద్ర నాయుడు వ్యవసాయం చేసి పండించిన కూరగాయలను, పాలను ప్రతి రోజు కొత్త కండ్రిక నుండి తిరుపతి మార్కెట్‌కి తన మోటార్ సైకిల్ పై తీసుకొని వెళ్ళి అమ్ముకొని జీవించేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 5.00 గంటలకు కూరగాయలు తీసుకొని వెళ్ళి అమ్మేసి, తిరుపతి నుండి కొత్త కండ్రిగకు బైక్‌లో వస్తుండగా, బ్రేవీ విల్లాస్ సమీపంలో, తిరుపతి నుండి రామచంద్రాపురం వైపు వస్తున్న టిప్పర్ సురేంద్ర నాయుడు బైక్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. దీంతో సురేంద్ర నాయుడు స్కూటర్‌తో పాటు దూరంగా వెళ్లి రోడ్డుపై పడ్డాడు. టిప్పర్ డ్రైవరు వేగాన్ని అదుపు చేయలేక రోడ్డుపై పడి ఉన్న సురేంద్ర నాయుడు కుడి కాలును టిప్పర్ వెనక చక్రాలతో తొక్కించుకొని వెళ్ళాడు. దీంతో సురేంద్ర నాయుడు తలకు, కాళ్లకు తీవ్ర రక్తస్రావమై రోడ్డుపై ప్రవహించింది. స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని సమాచారాన్ని ఆర్‌సి పురం పోలీసులకు అందజేశారు. ఆర్‌సి పురం ఎస్సై భక్తవత్సలం తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అప్పటికే సురేంద్ర నాయుడు మృతి చెందాడు. టిప్పర్ డ్రైవర్ టిప్పర్‌ను ఆపకుండా వేగంగా తీసుకొని పరారైపోయాడు. టిప్పర్ ఆచూకీ కోసం పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పంచనామా చేసి, శవ పరీక్ష నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డాక్యుమెంట్ రైటర్ల దాడి అమానుషం

లంచం ఇవ్వొద్దన్నందుకు ప్రభుత్వోద్యోగిపై దాడి

ప్రజాశక్తి - రేణిగుంట : తిరుపతి జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోని రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. వివిధ రకాల పనులపై కార్యాలయానికి వచ్చే వినియోగదారులు లంచాలు, అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని, కేవలం ప్రభుత్వానికి చెల్లించాల్సిన చలాన్లు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని, అలాగే డాక్యుమెంట్ రైటర్‌లకు కూడా వారి యొక్క టైపింగ్ చార్జీలు మాత్రమే ఇస్తే సరిపోతుందని క్రయ, విక్రయదారులకు చెప్పిన అటెండర్ ఎన్. తిరుమలేష్ పై కొందరు డాక్యుమెంట్ రైటర్లు దాడి చేశారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి పైగా దళితుడైన తిరుమలేష్ పట్ల అమానుషంగా ప్రవర్తించారు. లంచం ఇవ్వొద్దని, అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వొద్దని చెప్తావా అంటూ అతనిపై మూకుమ్మడి దాడికి ప్రయత్నించారు. అవినీతికి అలవాటు పడ్డ కొందరు రైటర్లకు మాత్రమే తాను వ్యతిరేకమని తిరుమలేష్ చెపుతున్నప్పటికి, అతన్ని కొందరు రైటర్లు దౌర్జన్యంగా చుట్టుముట్టారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని సూచిక బోర్డులు ఉన్నాయని, గతంలో కూడా రేణిగుంట కార్యాలయంలో బోర్డులు కూడా పెట్టామని అయితే కొత్తగా వచ్చిన ఇన్చార్జ్ సబ్ రిజిస్టార్ ఆనంద రెడ్డి బోర్డులన్నీ తొలగించేశారని తిరుమలేష్ ఆరోపించారు. వినియోగదారులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఎవరైనా అధిక మొత్తంలో డబ్బులు అడిగితే 1800 కు ఫోన్ చేయమని తాను చెప్పడమే నేరమా అని తిరుమలేష్ ప్రశ్నించాడు. కొందరు డాక్యుమెంట్ రైటర్లను ఆనంద రెడ్డి వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నారని అతను ఆరోపించారు. తనపై దాడి చేసిన వారందరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి అనుమతి ఇవ్వాల్సినదిగా సబ్ రిజిస్ట్రార్‌ను కోరుతానని, అలాగే ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ అనందరెడ్డి తీరును కూడా పై అధికారులు వివరిస్తానని తెలిపారు.

CHANGE OF NAME
I, **Chintapatla Snetha,** daughter of Chintapatla Muragaiah, residing at [Door No 1-6/4, Rajulapalem, Yerpedu, Chittoor, 517619, Andhra Pradesh], hereby declare that my name has been incorrectly written as **"Chinthapatla Snetha"** in my passport, and the correct spelling of my name is **"Chintapatla Snetha"**. Both names refer to the same person — myself. Signature: Chintapatla Snetha Date: 13/ 10 / 2025,
Place: Tirupati

IN COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE, GUDURU
G.O.P. NO: 24 / 2025
(In the matter of the Guardian and Wards Act, VIII of 1890).
In the matter of the estate of the Minor Shaik Abdul Vahab, son of late Shaik Akbar Basha, aged about 10 years, Muslim, permanent Disability Person, resident of H. No. Govinda Palli, Kota Mandal, Tirupati District)
(In the matter of permission to the petitioner to sell the undivided 1/2 share of minor in the OP Schedule property)
Shaik Vahid Bee, W/o late Shaik Akber Basha, Aged 45, House Maker, GovindaPalli Village, Kota Mandal, Tirupati District. **...Petitioner**
Vs
Nil **...Respondant**
ప్రకటన
పై నెంబర్ **G.O.Petition** లోని పిటిషనరు తన కుమారుని ఆరోగ్యం సరిలేనందున మెరుగైన వైద్యము చేయయించడానికి పిటిషన షెడ్యూల్ లో చూపబడిన ఆస్తిని అమ్మడానికి పర్మిషన్ కొరకు పై కోర్టులో పిటిషన్ వేసి వున్నారు. సదరు పిటిషన్ తేది. 17–10–2025 వాయిదా వేసి వున్నారు. కావున ఎవరికైన ఆక్షేపణలున్న మీరు పై తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు లో హాజరై మీ ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేనియెడల సదరు **G.O.Petition** ను మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయబడును.
SCHEDULE
S.P.S.R Nellore District, now Tirupati District, Gudur. District Registration, now Tirupati District Registration, Naidupeta Sub-Registration, Chittamuru Mandal, Yakasiri Gram Panchayathi, Yakasiri Village landed property of an extent of Ac. 1-50 cents out of Ac.2-63cents in Survey No.217-2H within the following boundaries, **East:** Remaining land in Survey No. 217, **South:** Land of Yambeti Arjuna Rao, **West:** Vagu and **North:** Land of Munukuru Nagi Reddy
Total Valuation : Rs. 8, 00, 000-00
ఇట్లు,
డి. హరినాథ్ రెడ్డి, బి.ఎ, బి.ఎల్.,
ఎస్. రాజశేఖర్, బి.కాం, బి.ఎల్.,
పిటీషనరు తరుపున న్యాయవాదులు ,
నాయుడు పేట టౌన్, సెల్ : 9440329137

రైతులకు యూరియా పంపిణీ కార్డులు

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ మంజూరు చేస్తున్న యూరియా పంపిణీ కార్డులను ప్రతి రైతు కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని దీప తెలిపారు. ముందస్తుగా రెడ్డిపాలెం బిట్1, బిట్ 2, పంబలి, ఎర్రగాటిపల్లి, రైతులకు యూరియా పంపిణీ కార్డులను అందజేశామని తెలిపారు. యూరియా పంపిణీ కార్డులను ప్రతి రైతు వారి పొలానికి సంబంధించిన భూ వివరాలు, ఆధార్ కార్డులను చూపించి ఆయా గ్రామ సహాయకుల ద్వారా యూరియా పంపిణీ కార్డులను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్డుల ద్వారా ప్రైవేటు డీలర్లు, రైతు సేవా కేంద్రాలు, సొసైటీల లో మూడు విడతలుగా యూరియా పొందవచ్చని తెలిపారు.

ఔషధ మొక్కలతో మెరుగైన అవకాశాలు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఔషధ మొక్కల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ అన్నారు. శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీ (అటానమస్) బోటనీ విభాగంలో సోమవారం ఆయన అతిథి ఉపన్యాసమిచ్చారు. "ఔషధ మొక్కలు – ఉపాధి అవకాశాలు" అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఔషద మొక్కలు, హెర్బల్ నర్సరీ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలు పంపితే, ఆ ప్రాజెక్టుకు రూ. 6.25 లక్షల నిధులను మంజూరు చేయడానికి సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ – ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరావు, బోటనీ విభాగాధిపతి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా లైవ్లీహుడ్ ప్రమోషన్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మెప్మా ఆధ్వర్యంలో జీవనోపాదుల ప్రమోషన్ సెల్లో భాగంగా "ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త " అనే నినాదంతో జీవనోపాధి యూనిట్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెప్మా లైవ్లీ హుడ్ ప్రమోషన్ సెల్ బ్రోచెర్‌ను సోమవారం లాంచనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎఫ్రాయిమ్, ఎల్డీఎం రవికుమార్, ఎల్‌హెచ్ ప్రమీల, మార్కెటింగ్ నిపుణులు జయరాంలు పాల్గొన్నారు.

సెలక్షన్ పద్ధతిలో కాదు..
ఎలక్షన్ పద్ధతిలో కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):ఆంధ్రప్రదేశ్ కురుమ, కురువ, కురుబ రాష్ట్ర కమిటీని సెలెక్షన్ పద్ధతిలో కాకుండా ఎలక్షన్ పద్ధతిలో ఎన్నుకోవడానికి నిర్ణయించామని, ఇందుకోసం ఎన్నికల ప్రక్రియను నిబద్ధతగా నిర్వహించడానికి కార్యాచరణ ఏర్పాటు చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల చైర్మన్‌గా తట్టే అర్జున్ రావు, కన్వీనర్‌గా తనను, పదిమంది కో కన్వీనర్ల నియామకం జరిగిందన్నారు.

విధుల్లోకి నూతన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - వాకాడు: తిరుపతి జిల్లా, వాకాడు మండలంలో ప్రభుత్వం నూతనంగా ఎంపిక చేసిన 25 మంది ఉపాధ్యాయులు సోమవారం విధుల్లో చేరారు. వాకాడు మండలానికి 25 మంది ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రాన్ని చేరుకోగా, వారికి నియామక పత్రాలను వాకాడు ఎంఈఓ ఆనంద్ అందించారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వాకాడు ఎంఈ ఓ ఆనంద్ నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ 25 మంది ఉపాధ్యాయులలో హై స్కూల్ కు 14మంది ఉపాధ్యాయులు, 5 మంది పిడీలు, ఎస్ జి టి నలుగురు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎంలు ఇద్దరు ఉన్నట్టు ఎంఈఓ పేర్కొన్నారు.

బస్సు సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విద్యార్థుల సౌకర్యార్థం పిచ్చాటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో నూతన బస్సు సర్వీసును సత్యవేడు డిపో వెంకట రమణతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులకు పాఠశాల వేళల్లో బస్సును ఏర్పాటు చేయాలని ఆర్టీసి రీజిన్ మేనేజర్‌తో మాట్లాడి బస్సు ఏర్పాటు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - చంద్రగిరి:శ్రీనివాసమంగాపురం రైల్వే ట్రాక్‌పై తిరుపతికి చెందిన ఆటోడ్రైవర్ దుర్గానాయక్ ఆత్మహత్యాయత్నం చేశాడు. దుర్గా నాయక్ కుటుంబ సభ్యులకు, పోలీసులకు ఫోన్ చేసి చనిపోతున్నానని తెలిపాడు. కుటుంబ సభ్యులు డయల్ 100 ద్వారా సమాచారం అందించగానే వెంటనే చంద్రగిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం రెడ్డి, కానిస్టేబుల్స్ చిరంజీవి, కిరణ్, శ్రీనులు ఆటో డ్రైవర్‌ను రక్షించారు. సమయానికి స్పందించి ప్రాణం కాపాడిన చంద్రగిరి పోలీసులను కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రసంశించారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు కళాచిత్ర పురస్కారాలు

ప్రజాశక్తి - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట మండలం, మన్నారుపోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాచిత్ర పురస్కారాలను జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, శ్రీసిటీ ఎండి డాక్టర్ రవి సన్నారెడ్డి అందజేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రామిశెట్టి మోనికకు 20వేలు నగదు, వేలూరు చేతనకు 15 వేలు, గులపాల కీర్తి పది వేలు నగదు, పురస్కారాలు అందించారు. ఆర్ఎం ఆంజనేయులు, రాజమనెమ్మ, ఆర్ఎం ఎస్ ప్రకాష్ బాబు, స్వరాజ్యలక్ష్మి స్మారకంగా కళాచిత్ర అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఇలా అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్ఎంవి భాస్కర్ బాబు రాసిన కవిత్వం 'మూడో కన్ను' కవితా సంపుటిని రవి సన్నారెడ్డి ఆవిష్కరించారు. తొలి కాపీ కలెక్టర్ వెంకటేశ్వర్‌కు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి కళాచిత్రతో పాటు తాను మూడు పురస్కారాలు అందజేస్తానని ప్రకటించారు. అనంతరం కలెక్టర్ పాఠశాల ప్రాంగణం పరిశీలించి అసంపూర్తిగా ఆగిపోయిన 8 గదులు పూర్తి కావడానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. మన్నారుపోలూరు గ్రామస్థులు శ్మశాన స్థలం సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే పరిష్కరించాలని ఆర్డీఓ, తహసీల్దార్‌లను ఆదేశించారు.

కూటమి పాలనలో కుటీర పరిశ్రమలా నకిలీ మద్యం వ్యాపారం

:మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ప్రజాశక్తి - నాయుడుపేట: కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో కుటీర పరిశ్రమలా నకిలీ మద్యం వ్యాపారం సాగుతుందని, తద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు కోట్ల రూపాయల దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ నకిలీ మద్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేసి, ప్రజల ప్రాణాలను హరిస్తూ, కోట్లు గడుస్తున్న తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.నకిలీ మద్యం తయారీ,సరఫరా, విక్రయాలపై సిబిఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.నకిలీ,కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, పెళ్లకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి,నాయుడుపేట మండలం వైసిపి అధ్యక్షులు ఒట్టూరు.కిషోర్ యాదవ్ సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ,వైసిపి నియోజకవర్గ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు షేక్ షబ్బీర్, కౌన్సిలర్ కావేరిపాకం అశోక్ కుమార్,వైసిపి నాయకులు సోమశేఖర్ రెడ్డి,పేర్నాటి రాహుల్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్దంగా చదివితే ఒత్తిడి మాయం

ప్రజాశక్తి - క్యాంపస్ :శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో సోమవారం కమిషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మిషన్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ సహకారంతో తిరుపతి జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమ విభాగం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపడుతున్న అవగాహన మాసోత్సవంలో భాగంగా ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. మానసిక వైద్య నిపుణులు ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పరీక్షలంటే భయపడటానికి కారణం ప్రణాళికాబద్ధంగా చదవక పోవటమేనన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం అధికారిణి అరుణ మాట్లాడుతూ యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. తదనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాసిన్, సోషల్ వర్కర్, డి.ఎమ్.హెచ్. పి., పౌరశాస్త్ర అధ్యాపకుడు డా. సి. ఎల్. చెన్నా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను పరిష్కరిచండి : కమిషనర్ మౌర్య

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతుల పరిష్కారంపై సోమవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని మరోసారి అటువంటి ఫిర్యాదులు అందితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు.

పెట్టుబడులకు ఏపీ సురక్షితం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జాతీయ, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం చాలా సురక్షితమని భావిస్తున్నట్లు టీడీపీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాఎం.ఉమేష్ రావు సోమవారం పేర్కొన్నారు. గూగుల్ సంస్థ గూగుల్ ఏఐ హబ్ పేరిట విశాఖలో రూ.87,250 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనుండటమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. మంగళవారం ఢిల్లీలో సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ జరగనుందని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక స్నేహపూర్వక పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దడంతో విశాఖకు టీసీఎస్, కాగ్నిజంట్, ఆక్సెంచర్, సత్వ, గూగుల్ లాంటి అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులతో విశాఖకు వస్తున్నారన్నారు. దశరథాచారి, మిన్నల్ రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసులు ఎన్నిక చెల్లదు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు ఎన్నిక చెల్లదని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజెస్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ పదోన్నతుల విషయంపై కాలయాపన జరుగుతోందని, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కడప వారు త్వరతగతిన పదోన్నతుల సమస్యను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు సంబంధించి ఎన్నికల అధికారికి ఈ మేరకు లేఖ రాశామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బొజ్జల రిషితా రెడ్డి సోమవారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేణిగుంట మండలంలో 14,83,943/- రూపాయల చెక్కులను 14 మంది లబ్ధిదారులకు పంపిణి చేసినట్లు తెలిపారు.

వృద్ధాశ్రమంలో
బాలాజి చౌదరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆర్కే ఏజెన్సీస్ మేనేజింగ్ డైరెక్టర్, రాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలాజీ చౌదరి జన్మదిన వేడుకలను సోమవారం మంగళంలోని తిరుమల నగర పంచాయతీ తుడా క్వార్టర్స్‌లోని రాస్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల మధ్య బాలాజీ చౌదరి జన్మదిన వేడుకలు జరుపుకొని, ఇక్కడి వృద్ధులకు పండ్లు, స్వీట్లు, మధ్యాహ్నం భోజనాలను ఏర్పాటు చేశారు. నా జన్మదిన వేడుకలను వయోవృద్ధుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని బాలాజీ చౌదరి తెలిపారు.

నూతన విసిని కలిసిన
టెక్నికల్ టైం స్కేల్ సభ్యులు

ప్రజాశక్తి - క్యాంపస్ :ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ టాటా నరసింహా రావుని ఎస్వీయు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నికల్ టైం స్కేల్ సభ్యులు కలసి అభినందించారు..కలిసిన వారిలో సురేష్, సోమశేఖర్, అనిల్ కుమార్, రమణయ్య శాంతా రావు, ఏ.కే .నాయుడు చలపతి, దాము, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ఫార్మా కో విజిలెన్స్‌తో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - రామచంద్రాపురం: ఫార్మసీ రంగంలో ఫార్మా కో విజిలెన్స్‌తోనే ఫార్మా విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని నైపర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ ఉండేలా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రామాపురం "సమీపంలోని సెవెన్ హిల్స్ ఫారసీ కళాశాల ప్రాంగణంలో "ఫార్మాకోవిజిలెన్స ఇన్ ఇండియా– రోల్ ఇన్ డ్రగ్ సేఫ్టీ అండ్ కేరీర్ అవకారాలు" అనే అంశం పై ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ ఉండేలా మాట్లాడుతూ ఫార్మా కో విజిలెన్స భారత దేశంలో ఎంతో అభివృద్ధి చెందిందని, ఈ కోర్స్‌తో విద్యార్థులు అపార అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని తెలిపారు. ఘజియాబాద్ సైంటిఫిక్ ఆఫీసర్ తోట ప్రసాద్, సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబులు మాట్లాడుతూ వర్క్‌షాపుల ప్రాముఖ్యతను తెలియచేశారు. అనంతరం ముఖ్య అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, వివిధ కళాశాలల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలవండి

ప్రజాశక్తి - సత్యవేడు: చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాసటగా నిలవాలని నూతనంగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులను సత్యవేడు ఎంఈఓ రవి సూచించారు. ఈ ఏడాది ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా ఎంపిక చేసిన ఉపాధ్యాయులు సోమవారం సత్యవేడులో విధుల్లో చేరారు. ఇందులో భాగంగా మండలానికి 32 మంది ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు కేటాయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఎంఈఓ రవి మండల విద్యా వనరుల కేంద్రంలో నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి మాట్లాడుతూ 32 మంది ఉపాధ్యాయులలో పదిమంది స్కూలు అసిస్టెంట్లు, మిగిలిన 22 మంది సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఉన్నట్టు తెలిపారు. నూతన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

ముక్కంటి ఆలయానికి విరాళాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి బెంగుళూరుకు విజయ్ కుమార్ దంపతులు సోమవారం రూ.లక్ష వేలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా నెల్లూరుకు చెందిన సాహితీ కుటుంబం రూ.55 వేలు విరాళంగా అందించారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఏఈఓ మోహన్‌కు అందించి నిత్యాన్నదానానికి ఖర్చు చేయా ల్సిందిగా కోరారు. దాతల కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం కల్పించారు.

పరిశోధనల్లో ప్రగతి సాధించాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : పరిశోధనల్లో ప్రగతి సాధించాలని నరసింగరావు పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన వీసీ నరసింగరావును ఫిజిక్స్ అధ్యాపక బృందం మర్యాద పూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వీసీ నరసింగరావును సత్కరించారు. వీసీ మాట్లాడుతూ ఫిజిక్స్ విభాగం బోధన, పరిశోధన రంగాల్లో మంచి ప్రాముఖ్యతను సంతరించుకుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి దేవప్రసాదరాజు, హుస్సేన్, అపర్ణ, రాజగోపాల్ రెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.